చౌటుప్పల్ ప్రభుత్వ దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

ప్రభుత్వ దవాఖాన వైద్యులు పద్ధతి మార్చుకోవాలి

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్, జనవరి 7 : చౌటుప్పల్ ప్రభుత్వ దవాఖాన వైద్యులు పద్ధతి మార్చుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించి 100 పడకల దవాఖానను పరిశీలించి మాట్లాడారు. ఇక్కడి వైద్యులు ప్రైవేట్ దవాఖానలు నడిపిస్తున్నారని, సాధారణ ప్రసవాలు కావాల్సిన కేసులను కూడా తమ దవాఖానలకు రప్పించుకొని సీజేరియన్లు చేసి డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని ఆరికడుతానని పేర్కొన్నారు. అంతేగాకుండా చౌటుప్పల్‌ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఫార్మా కంపెనీల యజమానులు, ఉద్యోగులు ఈ ప్రాంత ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈటీపీ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే పరిశ్రమలను బంద్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, నాయకులు ఉబ్బు వెంకటయ్య, పబ్బు రాజుగౌడ్, బోయ అంబేద్కర్, మొగుదాల రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



బోధిధర్మ యోగా హెల్త్ అసోసియేషన్ వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

యోగాతో మానసిక ప్రశాంతత

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 7 : యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బోధిధర్మ యోగా హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెబ్‌సైట్‌ను ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంఘం సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బోధిధర్మ యోగా హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, సంధ్య, చింతల రామకృష్ణ, విడం రామనాథం, చింతకింది కిరణ్, విష్ణుమూర్తి, కొండమడుగు మల్లేశ్, కడవేరు చంద్రశేఖర్, సిరిమల్లె పరమేశ్, కొయ్యడ లింగస్వామి, కొంగరి ప్రకాశ్, ఐలయ్య, రాజు, రాజశేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ బాలనర్సింహ

క్రీడలతో సోదరభావం పెంపు

● పీఏసీఎస్ చైర్మన్ బాలనర్సింహ

బొమ్మలరామారం, జనవరి 7 : క్రీడలు యువకుల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సింహ అన్నారు. ఆదివారం మండలంలోని యాదాపూర్‌లో సర్పంచ్ దీరావత్ అరుణాశ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకుల మానసిక ఎదుగుదల, ఏకాగ్రత పెరుగుదల, సమాజ సేవకు క్రీడలను ఒక మార్గంగా ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, సర్పంచ్ అరుణాశ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీహరినాయక్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

క్రికెట్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

చౌటుప్పల్, జనవరి 7 : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల క్రికెట్ పోటీలు ఆదివారం కొనసాగాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, రామన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, నల్లగొండ ఎన్జీ కాలేజీ, ముస్కు మధుసూధన్ రెడ్డి వ్యాయామ కళాశాల, మహాత్మా గాంధీ యునివర్సిటీ కాలేజీ ఆఫ్ సైన్స్ కళాశాలల జట్ల మధ్య పోటీలు జరిగాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ముస్కు మధుసూదన్ రెడ్డి వ్యాయామ కళాశాల జట్లు విజయం సాధించాయి. కార్యక్రమంలో రామన్నపేట ప్రభుత్వ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అనిత, అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రాజు, సంజయ్ కుమార్ సాహు, దిలీప్‌కుమార్, జె.ప్రసాద రావు, విజయరాణి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777190 | చౌటుప్పల్ : 9182777638

ప్రజల సౌకర్యార్థం ర్యాంపుల నిర్మాణం

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : కొండకింద షాపింగ్ కాంప్లెక్స్ నమూనాను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 7 : పట్టణ ప్రజల సౌకర్యార్థం ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీనగర్‌లో ర్యాంపు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గాంధీనగర్ నుంచి యాదగిరిపల్లి వరకు ఉన్న రింగురోడ్డు నుంచి ప్రజల ప్రయాణానికి అనువుగా ఉండేందుకు ప్రత్యేక ర్యాంపులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. యాదగిరిపల్లి, వంగపల్లి, గాంధీనగర్, మల్లాపురం, బీసీ కాలనీకి వెళ్లేందుకు మూడు ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో భాగంగా కొండకింద నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నమూనాను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ శంకరయ్య, జేఈలు భరత్, కరుణాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు సీస విజయలక్ష్మి, ముక్కర్ల మల్లేశ్, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేయాలి

● సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రమేశ్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), జనవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను పక్కాగా అమలు చేయాలని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు లగ్గాని రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పారుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో నిర్వహించిన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులందరికీ వర్తింపజేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని రంగయ్యగౌడ్, నాయకులు రాంరెడ్డి, దయ్యాల కృష్ణమూర్తి, పోతుగంటి అంజయ్య, లగ్గాని నర్సయ్య, కొలేపాక కుమార్, పట్టూరి వీరసోమయ్య పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

భువనగిరి కలెక్టరేట్ : రాయగిరిలో అయోధ్య అక్షింతలు అందిస్తున్న శ్రీరామ భక్త భజన మండలి సభ్యులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 7 : అయోధ్య రాముడి అక్షింతలను శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ పరిధిలోని రాయగిరిలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ భక్త భజన మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని 13వ వార్డులో అయోధ్య రాముడి అక్షింతలను వార్డు కౌన్సిలర్ జనగం కవితానర్సింహాచారి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఆలేరు రూరల్ : అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం మండలంలోని మంతపురిలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారి ప్రసాద్, పేరపు సిద్ధులు, ప్రశాంత్, రంజిత్, అమలేశ్వర్, శ్రీను, పరశురాం పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని జాల, పాముకుంట, సింగారం, కుర్రారంలో అక్షింతల శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, కాయితి బాల్‌రెడ్డి, పారుపల్లి సత్తిరెడ్డి, మునిగంటి ఉమేశ్, వెంకటేశ్, కొల్లూరి రమేశ్, పారుపల్లి సంజీవరెడ్డి, గుర్రాల బాలకనయ్య, గుర్రాల కనకయ్య, ముత్యంరెడ్డి, రాంచంద్రారెడ్డి, దొబ్బల గణేశ్, స్వామి పాల్గొన్నారు.

ఫిషరీస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా మత్స్యగిరి



చైర్మన్‌గా నియమాక ఉత్తర్వు అందుకుంటున్న మత్స్యగిరి

మోత్కూరు, జనవరి 7 : ఫిషరీస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా మోత్కూరు మున్సిపాలిటీకి చెందిన కోమటి మత్స్యగిరి నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఆ సంస్థ ఆవిర్భావ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. తన నియామానికి సహకరించిన వారికి ఈ సందర్భంగా మత్స్యగిరి కృతజ్ఞతలు తెలిపారు.



శివాజీ విగ్రహ నిర్మాణం కోసం విరాళం అందజేస్తున్న జడ్పీటీసీ నరేందర్‌గుప్తా దంపతులు

శివాజీ విగ్రహ నిర్మాణం కోసం విరాళం

ఆత్మకూరు(ఎం), జనవరి 7 : మండల కేంద్రంలో శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహ నిర్మాణం కోసం దాతలు విరాళాలు అందజేసి సహకరించాలని శివాజీ యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొరె మల్లేశం, మజ్జిగ నరేశ్ అన్నారు. ఆదివారం విగ్రహ నిర్మాణం కోసం జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా దంపతులు రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు శ్రీను, సత్యనారాయణ, అశోక్, రాజు, అనిల్, మహేశ్, క్రాంతి, లోకేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

చౌటుప్పల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2003-04 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, పాండురంగ విఠల్, ప్రసాద్, అరుణకుమారి, సత్తిరెడ్డి, బాలనర్సింహ పాల్గొన్నారు.

– చౌటుప్పల్, జనవరి 7

నాయకునితండాలో శనివారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో రైతు బంధు డబ్బులు వేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను కోరుతున్న మహిళా రైతులు

మాకు ఫ్రీ బస్ లేకుంటెమాయే.. రైతు బంధు వేయండి

● ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను నిలదీసిన మహిళా రైతులు

బొమ్మలరామరం, జనవరి 7 : 'మాకు ఉచిత బస్ ప్రయాణం లేకుంటేమాయే.. ముందు రైతు బంధు డబ్బులు వేయండి' అని మహిళా రైతులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను నిలదీశారు. శనివారం బొమ్మలరామారం మండలం నాయకునితండాలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన ప్రసంగిస్తుండగా మహిళలు అడ్డుకున్నారు. తమకు రైతు బంధు రాక పంటల సాగుకు అప్పు తేవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న ఎకరాకు 15 వేలు కాకున్నా.. పాత పద్ధతిలో 10వేలు చెల్లిస్తే చాలని కోరారు. అయినా తమ మాటలు పట్టించుకోకుండా బీర్ల అయిలయ్య అక్కడి నుంచి నవ్వుతూ వెళ్లిపోయారని మహిళా రైతులు వాపోయారు.

గుండెపోటుతో యువతి మృతి

● నేత్రాలను ఆస్పత్రికి దానం చేసిన కుటుంబ సభ్యులు

మిర్యాలగూడ, జనవరి 7: మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ యువతి ఆదివారం గుండెపోటుతో మృతి చెందింది. మిర్యాలగూడ పట్టణం నెహ్రూనగర్‌కు చెందిన రవి గుప్తా విజయలక్ష్మి దంపతుల కుమార్తె ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. పెద్ద కుమార్తె గుండా అనూష(25) ఇంటి వద్దనే ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. ఇంట్లో అంతసేపు చలాకీగా తిరుగుతున్న అనూష ఉదయం ఆకస్మాత్తుగా కుప్ప కూలిపోయింది. తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందింది. అనూష నేత్రాలను వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం ఆసుపత్రికి అందజేశారు.

నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), జనవరి 7 : ఈనెల 9న యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో జరిగే బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసుచందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అనుబంధ సంఘాల బాధ్యులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేశ్‌గౌడ్, జిల్లా నాయకులు కొరె భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, దశరథగౌడ్, సత్తయ్యగౌడ్, నాగరాజు, మల్లిఖార్జున్, సతీశ్, విశాల్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో జరిగిన రిసెప్షన్‌లో నూతన దంపతులు హేమంత్‌రెడ్డి, హార్లే

బ్రిటన్ అమ్మాయి.. చౌటుప్పల్ అబ్బాయి

వివాహ బంధంతో ఒక్కటైన జంట

చౌటుప్పల్, జనవరి 7: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణానికి చెందిన పగిళ్ల హేమంత్‌రెడ్డి, బ్రిటన్ అమ్మాయి హార్లే వివాహ బంధంతో ఒక్కటయ్యారు. హేమంత్‌రెడ్డి ఉన్నత చదువుల కోసం ఐదేండ్ల క్రితం బ్రిటన్ దేశానికి వెళ్లాడు. ఈ క్రమంలో అదే దేశానికి చెందిన హార్లేతో ప్రేమలో పడ్డాడు. వారి ప్రేమకు ఇరు కుటుంబాలు ఒకే చెప్పడంతో వారం రోజుల క్రితం బ్రిటన్‌లోనే వారు పెండ్లి చేసుకున్నారు. అనంతరం ఆదివారం చౌటుప్పల్‌లో హిందూ సాంప్రదాయ పద్ధతిలో రిసెప్షన్ నిర్వహించారు.

తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ పరీక్షల్లో చిన్నారుల ప్రతిభ

నల్లగొండ రూరల్, జనవరి 7: తైక్వాండో అసోసియేషన్ అధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లో ఉన్నా విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీలో ఆదివారం నిర్వహించిన తైక్వా ండో కలర్ బెల్ట్ ప్రమోషన్ పరీక్షల్లో పట్టణానికి చెందిన తైక్వాండో క్రీడాకారులు సత్తా చాటారు. తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి .మాస్టర్ ఎ.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కలర్ బెల్ట్ ప్రమోషన్ పరీక్షలో 70 మంది విద్యార్థులు ప్రమోట్ అయినట్లు తెలిపారు.

గౌడ సంఘం చౌటుప్పల్ పట్టణ కార్యవర్గం

ఎన్నికైన గౌడ సంఘం నూతన కార్యవర్గం

చౌటుప్పల్, జనవరి 7 : చౌటుప్పల్‌లోని గౌడ సంఘం కార్యాలయంలో ఆదివారం సంఘం పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతకింది అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా చెవ్వగోని వెంకటేశంగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తొర్పునూరి వెంకటేశ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బత్తుల శ్రీశైలం గౌడ్, సహాయ కార్యదర్శులుగా మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, తొర్పునూరి బాబు గౌడ్, కోశాధికారిగా ఉష్కాగుల రమేశ్‌గౌడ్, ప్రచార కార్యదర్శిగా ఊడుగు మల్లేశ్ గౌడ్, సాంస్కృతిక కార్యదర్శిగా వరగంటి మహేందర్‌గౌడ్, సంయుక్త కార్యదర్శిగా చెరుకు లింగస్వామిగౌడ్ ఎన్నికయ్యారు.

రాజాపేట పోలీసులకు అభినందనలు

పోలీసులను అభినందిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్‌కుమార్

రాజాపేట, జనవరి 7 : మండలంలోని పొట్టిమర్రి వైన్స్ షాపులో చోరీ జరిగిన 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీస్ సిబ్బందిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్‌కుమార్ ఆదివారం రాజాపేట పోలీస్ స్టేషన్‌లో అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఐరేని నవీన్‌కుమార్, భూపతి బాలరాజు, మరోజు వెంకటేవ్, గుర్రం రుపేశ్, భూక్య మధు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో కేర్ టేకర్లను నియమించాలి

● పీఆర్‌జీటీఏ(పీఆర్టీయూటీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి

రామగిరి, జనవరి 7 : గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి తప్పిస్తూ కేర్ టేకర్లను నియమించాలని పీఆర్‌జీటీఏ (పీఆర్టీయూటీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ పీఆర్టీయూ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా గురుకుల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వి.ఫణికుమార్, జనరల్ సెక్రటరీ కె. నారాయణరెడ్డి, పీఆర్‌జీటీఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎ. నరేశ్, ఉపాధ్యక్షుడు ఎం. వేణు ప్రసాద్, సెక్రటరీ స్వ ప్న, జాయింట్ సెక్రటరీ ఉప్పు అశోక్, శ్రీనివాసచారి, ఐ.నిర్మాలా నందం పాల్గొన్నారు.

పీఆర్‌జీటీఏ జిల్లా కార్యవర్గం ఎన్నిక

పీఆర్‌జీటీఏ జిల్లా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎంజేపీబీసీ జిల్లా అధ్యక్షుడిగా యం.దిలీప్‌కుమార్, జనరల్ సెక్రటరీ జి. భావన రుషి, అసోసియేట్ ప్రెసిడెంట్ గా కె. రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా జి. సుధాకర్, సెక్రటరీగా సీహెచ్. సోమన్ జి. మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడిగా ఎం.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీగా పి. మమత, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సీహెచ్.సంధ్యారాణి, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, సెక్రటరీ ఎండీ .అబ్దుల్, మాజిద్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడిగా జి. నాగేం ద్ర, జనరల్ సెక్రటరీగా డి. సారిక, వైస్ ప్రెసిడెంట్ కె. సుదన్వాచారి, ఎస్. కృష్ణయ్య, అసెసియేట్ ప్రెసిడెంట్ ఆర్. అంజయ్య, సెక్రటరీగా ఎ.మణెమ్మను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● బీయూ రాష్ట్ర అధ్యక్షుడు బాబు

రామగిరి, జనవరి 7 : ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర అధ్యక్షుడు బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండలోని మగ్దూం భవన్‌లో ఆదివారం నిర్వహించిన నల్లగొండ రీజియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హా జరై మాట్లాడారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలను వెంటనే పునరుద్ధరించాలని, గుర్తింపు ఎన్నికలు జరపాలన్నారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులంతా ఏఐటీయూసీ జెండా కింద హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌గౌడ్, ఏఐటీయూసీ కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, మంగ, బాసాని వెంకటయ్య పాల్గొన్నారు.